శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సామగ్రి పంపిణీ

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్‌కు పలువురు అందించిన విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేసిన కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాతవార్త** శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి ఒకటిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కలెక్టర్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు అందించిన విద్యాసామగ్రిని పేద విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాలోని పిల్లలకు నిఘంటువులు, నోట్ పుస్తకాలు తదితర విద్యా సామగ్రి, పండ్లు, స్వీట్లు.. పంపిణీ చేశారు. ఈ క్రమంలో జనవరి 01వ తేదీన నగరంలోని ఆర్.కె. నగర్ లో గల జనహిత వాత్సల్య అనాథాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు 250 విద్యాసామాగ్రి, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే శుక్రవారం కావలిలో గల ఎస్‌సి బాలికల హాస్టల్ విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.

**జిల్లా కలెక్టర్ పంపిణీ చేసిన విద్యా సామాగ్రి, ఆహార పదార్థాలు**

లాంగ్ నోట్ పుస్తకాలు - 834, షార్ట్ నోట్ పుస్తకాలు - 368, పరీక్ష ప్యాడ్లు - 138, పెన్సిళ్లు - 180, పెన్లు - 795, పెన్ -పెన్సిల్ కాంబో బాక్స్‌లు - 40 ప్యాకెట్లు, కలర్ క్రేయాన్లు - 10 ప్యాకెట్లు, నిఘంటువులు - 262, అట్లాస్‌లు - 9, ఇంగ్లీష్ వ్యాకరణ పుస్తకాలు - 4, వాల్మీకి రామాయణం పుస్తకాలు - 7, వీటితో పాటు ఆపిల్స్ - 90, నారింజలు - 130 స్వీట్లు - 4 కిలోలు, కేక్ - 1 కిలో, ఆహార పదార్థాలను కలెక్టర్ పంపిణీ చేసిన వాటిల్లో ఉన్నాయి. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి చదువుకు అవసరమైన పుస్తకాలు, లేఖన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యా ప్రగతికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

## 6న జెడ్పీలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాత వార్త** జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (డిడిసిఎంసి - దిశా) సమీక్షా సమావేశం ఈ నెల 6న ఉదయం 10.30 గంటలకు స్థానిక జడ్పి సమావేశం నందు జరుగనున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (డిడిసిఎంసి - దిశా) సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాటి ప్రగతిపై జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ కమిటీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు అందరూ వీలు కల్పించుకొని సమావేశానికి హాజరుకావలసినదిగా, అలాగే సంబంధిత జిల్లా అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై, తమ శాఖలకు సంబంధించిన వివరాలతో హాజరుకావాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు విరివిగా రుణాలు మంజూరు చేయాలి

- వ్యవసాయ అనుబంధ రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాత వార్త** వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన కార్యాచరణ వివరాలను లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఖర్చులు తగ్గి వ్యవసాయం మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రోన్‌లు వంటి పరికరాల కొనుగోలుకు అన్ని బ్యాంకులు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, గ్రూపుల వారీగా అలాగే వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రుణాలు అవసరమైన రైతులను గుర్తించి సంబంధిత బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు.పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, కోళ్ల పరిశ్రమలను ప్రోత్సహించేలా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్న రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దరఖాస్తులను తిరస్కరించకుండా ఎక్కువ మందికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈనెల 28వ తేదీన వ్యవసాయ యాంత్రీకరణతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు మంజూరు చేస్తున్న రుణాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఖచ్చితమైన డేటాతో సంబంధిత బ్యాంకర్లు సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్, నాబార్డ్ డిడిఎం బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ అధికారులు రమేష్ నాయక్, శాంతి తదితర శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిశీలన చేసి పరిష్కరిస్తాం జెసి వెంకటేశ్వరు

కొడవలూరు, జనవరి2 ప్రభాతవార్త: మండలం నార్త్ రాజుపాలెంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ప్రభుత్వ గుర్తుతో ముద్రించబడిన నూతన పట్టా దారు పాస్ పుస్తకాలను జాయింట్ కలెక్టర్ రైతులకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో కొత్త పుస్తకాలు రైతులుకు అందచేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల వద్దనుండి విధిగా పాత పుస్తకాలను తీసుకొని వాటి స్థానములో కొత్తవి అందచేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణిలో పలువురు రైతులు కొన్ని సమస్యలను తెలపడంతో జెసి సావదానంగా విని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, వీఆర్వోలు ప్రియదర్శిని, మల్లికార్జున్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితమైన వస్తువులనే భోగిమంటల్లో వేయాలి

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :**

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్‌ను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిపిఎంపి అసోసియేషన్ సభ్యులు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం సత్కరించి జ్ఞాపికను అందజేశారు. బోగి పండుగ సందర్భంలో పర్యావరణహితమైన వస్తువులను మాత్రమే భోగిమంటల్లో మండించాలని, హానికరమైన ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదన్న ప్రచారం కల్పించే కరపత్రాన్ని కమిషనర్, డాక్టర్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆవుపేడతో చేసిన పిడకలు, తాటాకులు, చాటగంప వంటి పాత వస్తువులను వేయాలన్నారు. టైర్లు, రబ్బర్లు, ట్యూబులు వంటివి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని తెలిపారు.అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్లల్లో రేషన్‌బియ్యం అమ్మకాలు

**కలిగిరి, జనవరి 2, ప్రభాతవార్త** ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన రేషన్‌బియ్యం బహిరంగ మార్కెట్లో అమ్ముడు పోతున్నాయనిప్రజలు ఆరోపిస్తున్నారు.పేదలకు చెందాల్సిన రేషన్‌బియ్యాన్ని నేరుగా అంగళ్లకు చేరుతున్నాయని వాటిని రు. 10నుండిరు. 15 రూపాయలుకొనుగోలు చేసి 30రూపాయలకు పైగా కిలో బియ్యం యదేశ్చగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. దీనిపైదృష్టి పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులూ ఆరుకాయలుగా సాగుతుంది. గతంలో ఎవరో ఒకరుచాటుమాటుగా అమ్ముతున్న ఈ రేషన్‌బియ్యం యవ్వరూ అధికారులు పట్టించుకోకపోవడంతో మంచి ఆదాయం వస్తున్న ఈబియ్యాన్ని చాలామంది అమ్మకాలు జరుపుతున్నారని పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇలా బహిరంగ మార్కెట్లో అమ్ముతున్న వారిపై ఇప్పటైనా కట్టడి చేసి అమ్మేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## జిల్లా కలెక్టర్‌తో భేటీ అయిన ఇంచార్జ్ మేయర్

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 2, ప్రభాత వార్త** నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ఇంచార్జ్ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టర్‌కు శాలువా కప్పి పూల బొకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు.

## సీఎం చంద్రబాబు సుపరిపాలనతో ప్రజా సంక్షేమం



**కోవూరు, జనవరి 2, ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఒకేరోజు 3 విపిఆర్ అమృతధార ప్లాంట్ల ప్రారంభం ప్రజలకు సేవ చేయడమే మా రాజకీయంవిపిఆర్ ఫౌండేషన్ ఇలాగే పనిచేస్తుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నారుఅందరం కలిసి ముందుకు సాగుదాం.విద్యాదానం, జలదానం చేశారు.. ఇప్పుడు నేత్ర దానంతో మరో మెట్టు ఎక్కారుఅవసరాన్ని గుర్తించి పనిచేయడమే విపిఆర్ నైజంకోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనతో ప్రజా సంక్షేమం అమలవుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కోవూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పడుగుపాడులో విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్లను కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి గార్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా పాఠశాల విద్యార్థినుల సందడితో కోలాహలం నెలకొంది. ప్లాంట్ ప్రారంభం అనంతరం విద్యార్థినులతో ఎంపీ, ఎమ్మెల్యేలు సరదాగా ముచ్చటించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విపిఆర్ వాటర్‌ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందించారు. అక్కడి నుంచి పడుగుపాడులో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనతో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పాలిటిక్స్ అంటే పాషన్ అని, సమయం కూడా చూసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తుంటారన్నారు. సీఎం చంద్రబాబు మంచి పాలనలో ఉన్నామని, క్రమశిక్షణగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సొంతమని, కార్యకర్తే పార్టీకి బలమన్నారు. ఎవరూ చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించొద్దని చెప్పారు. సేవ కోసమే తాము రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో అభివృద్ధికి గవర్నమెంట్ ఫండ్స్ తెచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటూరులో చేనేత మినీ క్లస్టర్ కు 76 లక్షలు నిధులు సాధించామన్నారు. ఈ రోజు 5 ప్లాంట్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. ఒకే రోజు అయిదు వాటర్ ప్లాంట్ లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మానవసేవే మాధవ సేవ అని నమ్మిన విపిఆర్ అదే లక్ష్యంతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. విపిఆర్ వికాస్, విపిఆర్ విద్య, ట్రై సైకిల్స్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. విపిఆర్ నేత్ర అనే మానస పుత్రిక ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కంటిచూపు మెరుగుపరుస్తున్నారని కొనియాడారు. కోవూరు నియోజకవర్గంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు పదివేల మంది మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని, ఒక పడుగుపాడులోనే 4 నుంచి 5 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న పీటర్ కెనాన్‌ను ప్రారంభించామని, బాపన కాలువను కూడా చేస్తున్నామన్నారు. కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

**ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర మాట్లాడుతూ**

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన కార్యక్రమాలు ఒక ఊరేగింపుగా జరిగాయని అన్నారు. మరో వారం రోజుల్లో మరో 15 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయని, ప్రజా అవసరాలు గుర్తించి పని చేయడంలో వేమిరెడ్డి దంపతులను మించిన వారు లేరన్నారు. ప్లాంట్లు ఏర్పాటు చేయడమే కాకుండా మెయింటెనెన్స్ కూడా నిర్వహించడం వారికే చెల్లిందన్నారు. విపిఆర్ నేత్ర సాధారణ కార్యక్రమం కాదని, రెండు మండలాలకే రెండు నెలలు పట్టిందంటే ఎంత సమర్థవంతంగా పని జరుగుతుందో అర్థమవుతుందన్నారు. విద్యా దానం, జలదానం చేసిన విపిఆర్ దంపతులు ఇప్పుడు నేత్రదానం కూడా చేస్తున్నారని కొనియాడారు. నిలబడలేని, కాళ్ళులేని ఎంతోమంది దివ్యాంగులను గుర్తించి ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించారని చెప్పారు. విపిఆర్ నేత్రాలకు సంబంధించి మరో బస్సును కోవూరు, విడవలూరు మండలం నుంచి ప్రారంభిస్తామని వెల్లడించడం గొప్ప విషయమని బీద రవిచంద్ర అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, వంశీరెడ్డి, కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, సర్పంచి యాకసిరి విజయమ్మ, వెంకటరమణమ్మ, పార్టీ మాజీ మండలాధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, మదన్ రెడ్డి, రాఖీ, పిచ్చుక మధుసూధన్, గాదిరాజు అశోక్, తవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

సమాజ సేవ కోసమే విపిఆర్ ఫౌండేషన్

11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశాం : ఎంపీ వేమిరెడ్డి వెల్లడి

**విడవలూరు, జనవరి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇళ్ల వద్దకే చేరుస్తామని హామీ ఆచరణలో రైతు బంధువుడిగా నిలిచాడని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సి, జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర కలిసి విడవలూరు మండలం రామతీర్థం గ్రామానికి రావడంతో నాయకులు, మహిళలు అడుగడుగునా హారతులతో, మంగళ వాయిద్యాల నడుమ స్వాగతం పలుకుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం రామలింగేశ్వర స్వామిని ఆలయంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన ఎంపి పదవికున్న రెండు అక్షరాలు, తన సతీమణి ఎమ్మెల్యేకి మూడు అక్షరాలు కలిపి అయిదు అక్షరాలు ప్రజాసేవకే అంకితమన్నారు. సమాజ సేవ కోసమే విపిఆర్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. 2017 లో విపిఆర్ అమృత ధార పేరిట ఉదయగిరి ప్రాంతంలో తొలి ఆర్ ఒ ప్రాంభించామని జిల్లా వ్యాప్తంగా 190 వాటర్ ప్లాంట్లు పెట్టి ప్రజల దాహార్తి తీరుస్తున్నామన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలున్న ప్రత్యేక బస్సు సుశిక్షి తులైన కంటి వైద్యుల బృందంతో ఉదయగిరి ప్రాంతంలోని వరికుంటపాడు మండలంలో విపిఆర్ నేత్ర అనే కంటి వైద్యానికి సంబంధించిన ప్రజాహిత కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కంటి సమస్యలు వున్న వారిని డాక్టర్లు పరీక్షి ంచి దృష్టి లోపం ఉంటే అక్కడికక్కడే కంటి అద్దాలు తయారు చేసే వ్యవస్థ బస్సులో ఉందన్నారు. విపిఆర్ నేత్ర ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలాలలో గ్రామ గ్రామాలకు వెళ్లి 12 వేలకు పైగా దృష్టి లోపం వున్న వారిని పరీక్షి ంచి 7 వేల మందికి కంటి అద్దాలు ఇచ్చామన్నారు. విపిఆర్ నేత్రకు సంబంధించి మరో బస్సు రెడీ అవుతుందని మరో రెండు నెలల్లో విపిఆర్ నేత్ర సెకండ్ ఫేస్ కోవూరు నియోజకవర్గం లోని రామతీర్థం నుంచే ప్రారంభిస్తామన్నారు. దివ్యాంగుల విన్నపం మేరకే ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్టు ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశామన్నారు. అనుభవజ్ఞులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి నాయకత్వంలో టిడిపి బలోపేతం అవుతుంది. నాయకుల మధ్య చిన్న చిన్న విభేదాలుంటే పరిష్కరించుకొని అందరు ఐకమత్యంగా వుండాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇళ్ల వద్దకే చేరుస్తామన్న హామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణలో అమలు చూపించారన్నారు. గత ఐదేళ్లుగా అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది సిఎం రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకుపోయారని ఆమె తెలిపారు.వేమిరెడ్డి దంపతుల సేవా దృక్పధాన్ని.విపిఆర్ ఫౌండేషన్ పేదల పాలిట పెన్నిధిగా నిలిచిందని వేమిరెడ్డి దంపతుల సేవాలను ఎమ్మెల్సీ రవిచంద్ర అభివర్ణించి వేమిరెడ్డి దంపతుల సారధ్యంలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం, కోవూరు అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కొడవలూరు సిఐ సురేంద్రబాబు, తహశీల్దార్ కె. చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి, విడవలూరు టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు, పూండ్ల అచ్యుత్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ

## టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలోభాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు పట్టణ ప్రణాళిక విభాగంలో భవన నిర్మాణ అనుమతులను సరళీకృతం చేశారని, అనుమతుల మేరకు భవన నిర్మాణాలు జరిగేలా నిరంతరం టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. కార్పోరేషన్‌కు ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారి సూచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి కృషి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ అమలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ నిబద్ధత పాటించి టౌన్‌ప్లానింగ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ బిపిఎస్ పథకంపై అర్హులైన భవన యజమానులందరికి సచివాలయాల వారీగా వార్డు ప్లానింగ్ కార్యదర్శి అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గత వారం నుంచి ఈవారంలోపు జరిగిన ఎల్ఆర్ఎస్ పాటర్న్స్ గురించి ఏసిపి కార్యదర్శి వారీగా సమీక్షించారు. ఓపెన్ పోరం ద్వారా అందుకున్న 12 వినతుల్లో 8విజ్ఞప్తులకు బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ సూచించారు. మరో నాలుగు వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రఘునాథరావు, టిపిఆర్ఓ వాసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, టిపిబిఓలు ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ వాసు

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :**

నెల్లూర నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక 5/2, 13/1, 42,/1, 50/1 వార్డు సచివాయాల పరిధిలో నిర్వహించారు. 42వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ వాసుబాబులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు నగర నియోజకవర్గంలో ప్రతి 15రోజులకు ఒక్కసారి ప్రజాదర్బార్ కార్యక

## 2 లక్షల 50 వేలు విలువ కలిగిన చెత్తసేకరణ ఆటో వితరణ

**మనుబోలు జనవరి 2 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామ సర్పంచ్ నారపరెడ్డి ,జాంబవతమ్మ సుమారు రెండు లక్షల యాభైవేల రూపాయాలు తన సొంత నిధులతో చెత్త సేకరణ వాహనాన్ని శుక్రవారం నాడు గ్రామ పంచాయితీకి అందజేశారు.అనంతరం మండలాభివృద్ధి అధికారి జలజాక్షి చేతుల మీదుగా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతు గ్రామ సమస్యలను అర్థం చేసుకోని తమ సొంత నిధులతో వాహనాన్ని అందించినందుకు గ్రామ సర్పంచ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీహరిరెడ్డి, అధికారులు,సచివాలయ సిబ్బంది ,వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బద్దివోలులో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణి

**మనుబోలు జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని బద్దివోలు గ్రామంలో రీసర్వే ప్రాజక్టు కింద సర్వే పూర్తి అయిన వారికి శుక్రవారం నాడు రెవిన్యూ అధికారులు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. డిప్యూటి తహసిల్దారు ప్రదీప్,ఆర్ఐ అరుణ్ తేజ,టిడిపి మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, సచివాలయ సిబ్బంది నాయకులు రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని స్కూటరిస్ట్ మృతి

**గూడూరు రూరల్, జనవరి 2, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని పోటుపాలెం కూడలి వద్ద లారీ ఢీకొని స్కూటరిస్ట్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్. ఐ తిరుపతయ్య కథనం మేరకు మృతుడు రామ్మూర్తి (64) చిత్తూరు నుంచి జీవనాధారం కోసం వచ్చి చిల్లకూరులో నివాసం ఉంటున్నాడని తెలిపారు. పనుల నిమిత్తం పోటుపాలెం నుండి గూడూరుకు వస్తుండగా పోటుపాలెం జంక్షన్ వద్ద, అదే మార్గంలో చెన్నై నుండి నెల్లూరు వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో మృతుడి కి తీవ్ర గాయాలైనాయి అన్నారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు అన్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వాహనదారులు సర్వీస్ రోడ్డును ఉపయోగించుకోవాలని రూరల్ ఎస్ఐ తిరుపతయ్య సూచించారు.

## రామచంద్రయ్య మృతి భాదాకరం

**కావలి, జనవరి 2 ప్రభాతవార్త :**కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పురిమిట్ల రామచంద్రయ్య మృతి భాదాకరమని వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పురిమిట్ల రామచంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు అని, పార్టీ కోసం ఎంతో శ్రమించి పలు సేవలు అందించారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరానలి భగవంతున్ని కోరడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆసర్వేశ్వరుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరడం జరిగిందన్నారు.

## డిఆర్‌డబ్ల్యూలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త :** పట్టణంలోని డిఆర్డబ్ల్యూ మహిళా కళాశాలలో నెల్లూరు చిన్మయ మిషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా గూడూరు పట్టణంలోని డి ఆర్‌డబ్ల్యు మహిళా కళాశాలలో నెల్లూరు చిన్నయ్య మిషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గులుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని నేటితరం వారికి కూడా మన సంబరాలు తెలియజేసేందుకు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

## భూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**ముత్తుకూరు, జనవరి 2, ప్రభాత వార్త :** మండలంలోని నారికే ళ్ళపల్లి గ్రామంలో సచివాలయంలో శుక్రవారం గ్రామ సభను తహశీల్దార్ స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసా రు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వ ప్న మాట్లాడుతూ భూ రీ సర్వేను ఈ నెల 9వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం రైతులకు రాజముద్రతో ఉన్న భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ జహీర్, విఆర్ఓ శ్రీనివాసులు, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం ఛలో విశాఖ

**తోటపల్లి గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త:** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర నిరసనతో కీలక తీర్మానాలు చేయనున్నారు. లేబర్ కోడ్స్ రద్దు, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, జీవో నెం.21 రద్దు, ప్రైవేట్ సెన్సార్ ట్రాకింగ్ విధానం ఉపసంహరణకు తీర్మానం చేయనున్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు, కనీస పెన్షన్ రూ.9,000లు, ఓపీఎస్ అమలు, విద్యుత్ సవరణ చట్టం రద్దు కోరుతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కృష్ణపట్నం పోర్టులో పది వేల ఉద్యోగాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. మహాసభల ముగింపు రోజైన జనవరి 4న మధ్యాహ్నం 2 గంటలకు ర్యాలీ, 4 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు.

## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసైనికులు

**వింజమూరు, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వింజమూరు మండల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎస్పీ హమీద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవ త్సరంలో ఆయురారోగ్యాలతో ఉండే ప్రజలకు మేలైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జనసేన సైనికులు గువ్వల వెంకీ, ఇమ్రాన్, వేణు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిచేందుకు కృషి చేయాలి

**రాపూరు,జనవరి 2ప్రభాతవార్త :** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులు, నాయకులు కృషి చేయాలని రాపూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యాక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న కోరారు. శుక్రవారం యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన జరిగిన రాపూరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శాఖాల వారిగా అధికారులు వారి,వారి నివేదికలను సభలో చదివి వినిపించారు. మండల కోఆప్షన సయ్యద్ ఆర్ అండ్ బీ అధికారుల పనితీరుపై సభలో ప్రశ్నించారు.దీంతో మండలంలో ఆధార్ లేని చల్లా యానాదులకు ఆధార్‌లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యంపీడీఓ మారెళ్ళ భవానీ, జిల్లా పరిషత్ ఉపాధ్యాక్షురాలు చిగురుపాటి ప్రసన్న, వైస్ యంపీపీలు పి. పెంచల రెడ్డి, వెంకట స్వామి, పలువురు యంపీటీసిలు, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు తదితరులున్నారు.

## కిసాన్ కాల్ సెంటర్ ఏర్పాటు

**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 2, ప్రభాతవార్త :** పంటల సాగు సమయంలో రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు శాస్త్రవేత్తలు, అధికారులతో కిసాన్ కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పి.సత్యవాణి తెలిపారు. జిల్లాలోని రైతులు ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల మధ్య ఫోన్ చేసి సాగులో సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వరి, నూనె గింజలు, పప్పు ధాన్యాలు తదితర పంటలకు సంబంధించి సందేహాలను ఓ.వెంకటేశ్వర్లు, యు.వినీత, ఐ.పరమశివ, సీహెచ్ శ్రీలక్ష్మీ, పి.మధుసూదన్ తదితరులు రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. 0861- 2327803, 9490327424 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు. వేరుశనగపై ఏ ప్రసన్న, రాజేష్ రైతుల సందేహాలను తీరుస్తారని వివరించారు. 9440566582 నంబర్‌ను సంప్రదించాలన్నారు. అలాగే ఉద్యాన వ్యవసాయ పంటల్లో తెగుళ్ల నియంత్రణకు సంబంధించి డి.విజయ్ కుమార్ నాయక్ రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తారని తెలిపారు. 0861- 2349356 నంబర్ కు ఫోన్ చేసి సమస్యలు విన్నవించవచ్చన్నారు. ఉద్యాన పంటల్లో విత్తన రకాలు, కలుపు నియంత్రణ మొదలగు వాటిపై పి.లక్ష్మీని 7995088181 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

**కోట, జనవరి 2 ప్రభాతవార్త :** కోట మండలం చెందోడు గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత కింద విద్యానగర్, చెందోడు గ్రామాల్లో వీధులను శుభ్రపరిచే పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ఎంవి రావు ఫౌండేషన్ ఛైర్మన్ ఎం.లీలామోహన్‌కృష్ణ దుస్తులను పంపిణీ చేశారు. ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మక్బుల్‌జాన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కావలి, జనవరి 2 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్ సతీమణి మక్బుల్‌జాన్ శుక్రవారం మృతి చెందడం జరిగింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మస్తాన్ నివాసానికి వెళ్ళి మగ్బుల్ జాన్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మస్తాన్ ఎమ్మెల్యేను చూడగానే బావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు షేక్, అర్షియాబేగం, టిడిపి నాయకులు మేడికొండ సుకుమార్, దావులూరి దేవకుమార్, వల్లేరి కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**వింజమూరు, జనవరి 2, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో ప్రభుత్వం తొలి విడతగా మండలంలోని నాలుగు పంచాయతీలకు సంబంధించిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందజేసిందని ఎమ్మార్వో ఎస్‌కే హమీద్ తెలిపారు. మండలంలోని బుక్కాపురం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్‌పీఎంతో క్యూఆర్ కోడ్ ముద్రించిందన్నారు. పాస్‌బుక్ స్కాన్ చేసి ఆధార్ నంబర్ ఎంటర్ చేసి భూమి వివరాలు పొందవచ్చు అన్నారు. పాస్ బుక్‌లో ఎలాంటి తప్పులు లేకుండా పాస్ బుక్‌లను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కొత్త పాస్ పుస్తకాల్లో రాష్ట్ర రాజముద్రతో ఇవ్వబడిందని అన్నారు. మండల పరిధిలో జనార్ధనపురం, నందిగుంట, ఏకిస్తిపురం, బుక్కాపురం, తమితపాడు, నల్లగొండ్ల గ్రామాలలో రీ సర్వే పూర్తయిందన్నారు. కాగా తొలి విడత జనార్ధనపురం 342 నందిగుంట 440 బుక్కాపురం 442 ఏ కిస్తీపురం 367 పాస్ పుస్తకాలు వచ్చాయన్నారు. ఆయా గ్రామాలలో గ్రామసభ నిర్వహించి పాస్ పుస్తకాలను అందించి వారి వద్ద నుండి తంబు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్, వీఆర్వో మీరావలి, వీఆర్వో రవితేజ, సర్వేయర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు కరిముల్లా మృతి

**కోట, జనవరి 2 ప్రభాతవార్త :** కోట మండల బిజెపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ కరిముల్లా (65) శుక్రవారం మృతిచెందారు. ఆయన గత 30 ఏళ్లుగా కోట మండలంలో బిజెపికి విశిష్ట సేవలు అందించారు. పార్టీ ఏ కార్యక్రమాన్ని చేపట్టిన ఆయన ముందుండే వారని పలువురు గుర్తు చేసుకున్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఆయన లేని లోటు పార్టీని తీరనిదని పేర్కొన్నారు. పార్టీలో ఎంతో క్రమశిక్షణతో సేవలు అందించారని చెప్పారు.

## జిర్రావారిపాళెంలో పారిశుద్యపనులు

**కలిగిరి,జనవరి02,ప్రభాతవార్త;**కలిగిరి పంచాయితీలో పారిశుద్య పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు పంచాయితీ కార్యదర్శి రవిచంద్ర తెలిపారు.శుక్రవారం కలిగిరి పంచాయితీలోని జిర్రావారిపాళెం, తిప్ప, యస్సీ కాలనీలలో దోమల మందును పిచికారీ చేసినట్లు ఆయన తెలిపారు. కలిగిరి పంచాయితీ పాలక వర్గం సౌజన్యంతో ఈ పనులు జరుగుతున్నట్లు పంచాయితీ కార్యదర్శి తెలిపారు. పారిశుద్య పనుల్లో బాగంగా సైడ్‌కాల్వల్లో పేరుకు పోయిన మట్టిని తొలగించడం, వీదిలైట్లు వేయించడం పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## చాంపియన్ ఫార్మర్స్ సూచనలు రైతులు పాటించాలి

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో చాంపియన్ ఫార్మర్స్‌గా గుర్తించిన వారికి శుక్రవారం కోవూరులోని రైతు సేవా కేంద్రంలో సోలార్ లైట్, ఫిరమిన్ ట్రాప్స్, ట్రైకోగామా కార్డులు, నానో డీఏపీ వంటివి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో సాగు ఖర్చులతో పాటు ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి చాంపియన్ ఫార్మర్స్ వ్యవసాయ శాఖ ఇచ్చిన సలహాలు, సూచనలు రైతులు పాటించాలన్నారు. ముఖ్యంగా బయో ఫర్టిలైజర్స్ వాడకంపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం చాంపియన్ ఫార్మర్స్‌కు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని, గ్రామ వ్యయసాయ సహాయకులు , రైతులు ఉన్నారు.

## వావిళ్ళ గ్రామంలో 6 నుండి గ్రామ సభ

**విడవలూరు, జనవరి 2 ప్రభాతవార్త:** మండలంలోని వావిళ్ళ గ్రామంలో ఈనెల 6వ తేదీ నుండి 27 వరకు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామంలో రైతులు భూ విస్తరణం, తప్పిదాలు, అడంగల్, వన్ బి, పాస్ పుస్తకాలు, ఇతర రెవెన్యూ సమస్యలను గ్రామ సమస్యల పరిష్కార వేదిక లో తెలిపి శాశ్వత పరిష్కారం చేసుకోవచ్చని,ఇది గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన మలిశెట్టి

కావలి, జనవరి 2 ప్రభాతవార్త : నూతన ఏడాదిని పురస్కరించుకొని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి ఛైర్మెన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలబొకేను అందజేసి దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే విధంగా పనిచేస్తూ టిడిపి బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.టిడిపి నేతలు చిన్నకోటయ్య, కుందుర్తి కిరణ్‌కుమార్, సూరిశెట్టి రామక్రిష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయినిని శాలువా, పుష్పగుచ్చంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## కరెంటోళ్ల జనబాటను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు కోవూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఉదయం 8 నుంచి 10.30 వరకు కరెంటోళ్ల జనబాట కార్యక్రమం ప్రి గ్రామంలో నిర్వహి స్తున్నామని,దీనిని ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకో వాలని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సెక్షన్ అసిస్టెంట్ ఇంజ నీర్లు, సిబ్బందితో కలిసి విద్యుత్ లైన్లను తనిఖీ చేసి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, లైన్లను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గ పరిధిలో 1070 సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ

**– మహిళలకు తీవ్రగాయాలు**

**కోవూరు, జనవరి2 ప్రభాత వార్త :** కోవూరులోని జాతీయ రహదారి టాటా షోరూమ్ సమీపంలో నెల్లూరు నుంచి కోవూరు వైపు వస్తున్న స్కూ టీని అదే వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న శాంతి, సుబ్బలక్ష్మిలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో అటుగా విధి నిర్వహణలో వెళ్తున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్‌లో నెల్లూరుకు తరలించారు. ఈ మేరకు గుర్తు తెలియని వాహనంపై ఆరా తీస్తున్నట్లు ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** విద్యాశాఖ రూపొందించిన వంద రోజుల ప్రణాళికను ప్రతి పదవ తరగతి విద్యార్థి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనిపాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి,అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం 170 మంది పదవ తరగతి విద్యార్థులకు ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారిణి సీహెచ్ మేరీ సుప్రజ తన సొంత నిధులతో అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో అల్పాహారం అందించిన సీహెచ్ మేరీ సుప్రజను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సెల్లటూరులో పాసుపుస్తకాలు పంపిణీ చేసిన చెన్ను అశోక్ రెడ్డి

**సెల్లటూరు(రాపూరు),జనవరి02ప్రభాతవార్త :** మండలంలోని కంబాలపల్లి పంచాయితీ పరిధిలోని సెల్లటూరు గ్రామంలో శుక్రవారం రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్ను అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రంతో వున్న పట్టాదారు పాసుపుస్తకాల స్థానంలో రాష్టంలో రీసర్వే పూర్తయిన 6688 గ్రామాలలో 21,80 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యాయం పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాలను ఉచితంగా ఒక వైపు రాజముద్ర, మరోవైపు భద్రత కోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ లక్ష్మీనరసింహం,ఆర్ఐ రవితేజ, రాపూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకట రమణా రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మధు నాయుడు, టిడిపి నాయకులు పరంధామి రెడ్డి, పలువురు రైతులు, గ్రామ రెవెన్యూ అదికారి తదితరులున్నారు.

## అంగళ్లల్లో రేషన్‌బియ్యం అమ్మకాలు

**కలిగిరి,జనవరి02, ప్రభాతవార్త;** ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన రేషన్‌బియ్యం బహిరంగ మార్కెట్లో అమ్ముడు పోతున్నాయనిప్రజలు ఆరోపిస్తున్నారు.పేదలకు చెందాల్సిన రేషన్‌బియ్యాన్ని నేరుగా అంగళ్లకు చేరుతున్నాయని వాటిని రు. 10నుండిరు. 15 రూపాయలు కొనుగోలు చేసి 30రూపాయలకు పైగా కిలో బియ్యం యదేశ్చగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. దీనిపై దృష్టి పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులూ ఆరుకాయలుగా సాగుతుంది. గతంలో ఎవరో ఒకరుచాటుమాటుగా అమ్ముతున్న ఈ రేషన్‌బియ్యం యవ్వరూ అధికారులు పట్టించుకోకపోవడంతో మంచి ఆదాయం వస్తున్న ఈబియ్యాన్ని చాలామందిఅమ్మకాలు జరుపుతున్నారని పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇలా బహిరంగ మార్కెట్లో అమ్ముతున్న వారిపై ఇప్పటైనా కట్టడి చేసి అమ్మేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు



**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో కొతనత పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తహస

## నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**– జనవరి 2వ తేదీ నుంచి జనవరి 9వ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం**

**– పాస్ పుస్తకాల పంపిణీని నెల్లూరు రూరల్ కాకుపల్లిలో ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

**నెల్లూరు రూరల్ , జనవరి 2, ప్రభాతవార్త :** రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రత్యేక శ్రద్ధతో పలు సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించి ముందుకెళ్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో తెలుగుదేశం రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్‌తో కలిసి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు నియోజకవర్గంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 4 వేల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇంకా ఏమైనా చిన్న చిన్న మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకునేందుకు మళ్లీ అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి సారంగం గున్నయ్య, ఏఎంసీ డైరక్టర్ శివకుమార్, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి, టీడీపీ నాయకులు కోసూరు కేశవులు, ఉప్పల ఈశ్వరయ్య, మహేందర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం

**– మహిళా పోలీసు స్టేషన్ సీఐ కృష్ణారెడ్డి**

**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త –వైద్యం :** బాల్య వివాహాలు నిషేధమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే 112 నంబరుకు కాల్ చేసి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని మహిళా పోలీసు స్టేషన్ సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నెల్లూరు ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి యాప్ పై మహిళలు, బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలపై జరిగే నేరాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ప్రజలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కే.మాధవి మాట్లాడుతూ ఆడ పిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు జరిపితే వారు అనారోగ్యం భారిన పడి మాతృ మరణాలు శిశు మరణాలు సంభవిస్తాయని, అంగవైకల్యం కలిగిన పిల్లలు జన్మిస్తారని వీటి పట్ల అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పైలు వై.శ్రీహరి, డి.సతీష్, సిబ్బంది టీవీఎస్ రాంబాబు, జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు దౌర్జన్యాలను సహించం" కాకాణి

**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త –వైద్యం :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, ఇడిమేపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెల్లంకొండ గురువయ్య ను వెంకటాచలం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి, వెంకటాచలం సర్కిల్ ఇన్స్ పెక్టర్ బూతులు తిట్టడం, కొట్టడంతో పాటు, చిత్రహింసలకు గురిచేయడంతో, సర్కిల్ ఇన్స్ పెక్టర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి, పెన్నా హాస్పిటల్ లో ప్రాణాపాయస్థితిలో ఉన్న గురువయ్యను పరామర్శించి, మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా!!!కాకాణి గోవర్ధన్ రెడ్డి కూటమి పాలనలో పోలీసులు బరితెగించి, అధికార పార్టీ నాయకులకు సలాం కొడుతూ, వాళ్ల దగ్గర గులాంగిరి చేస్తూ, ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులను హింసించడం క్షమించరాని నేరం.వెంకటాచలం సీఐ సుబ్బారావు అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ, అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ, తాను అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడు.బెల్లంకొండ గురవయ్య ఆత్మహత్యకు పాల్పడి, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడాన్ని చూస్తుంటే, సంబంధిత పోలీసులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా ఎస్పీ గారిని కోరుతున్నాం.బెల్లంకొండ గురువయ్యను వెంకటాచలం సీఐ సుబ్బారావు కొట్టడంతో పాటు, తీవ్ర పదజాలంతో బూతులు తిట్టడంతో సహించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.బెల్లంకొండ గురువయ్య ఆత్మహత్యయత్నంతో తల్లడిల్లిపోతూ, ఆవేదన చెందుతున్న కుటుంబసభ్యులను చూస్తుంటే మనసు చలించిపోతుంది.పోలీసులు అధికార పార్టీ నాయకులను సంతృప్తి పరిచేందుకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులపై దాడులు చేయడం, అవమానపరచడం ఆనవాయితీగా మారిపోయింది.మీడియా ముందు మాట్లాడినా, ప్రభుత్వాన్ని, అధికార పార్టీని ప్రశ్నించినా వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి, దారుణంగా హింసించడం దుర్మార్గం.ఇప్పటికే వెంకటాచలం సీఐ సుబ్బారావు అవినీతి అక్రమాలపై కృష్ణ కాంత్ ఎస్పీగా ఉన్నప్పుడు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించిన కృష్ణకాంత్ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.వెంకటాచలం సీఐ సుబ్బారావు పై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎస్పీ విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.జిల్లాలో పోలీసులు శాంతి భద్రతలను కాపాడడంలో, నిరక్ష్యంగా వ్యవహరించడంతో శాంతి భద్రతలు అదుపు తప్పాయి.పోలీసు యంత్రాంగం శాంతి భద్రతలపై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్షాల వారి ప్లెక్సీలు తొలగించడం, అధికార పార్టీ నాయకుల ప్లెక్సీలు కట్టడమే తమకు ముఖ్యం అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నారు.బెల్లంకొండ గురువయ్య కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, వేధించిన సీఐ సుబ్బారావు, తదితరులపై విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోని నేపథ్యంలో, న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా నిందితులైన పోలీసు అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా న్యాయపోరాటం చేస్తాం.పోలీసులు ఇదే పంథాను కొనసాగిస్తే, ప్రజలందరూ ఏకమై, పోలీస్ స్టేషన్లను ముట్టడించే పరిస్థితి ఏర్పడితే, జరగబోవు సంఘటనలకు పోలీస్ శాఖ బాధ్యత వహించాల్సిందే జిల్లా ఎస్పీ గారు చొరవ తీసుకొని అడ్డగోలుగా వ్యవహరిస్తూ, విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ సుబ్బారావు లాంటి వారి మీద విచారణ జరిపించి, చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకం మసకబారుతుంది.జిల్లాలో ఎక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్యాయం జరిగినా, అండగా నిలిచి, అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు, ఏ స్థాయి అధికారి అయినా నిలదీస్తాం, ప్రజల ముందు దోషులుగా నిలబెట్టుతాం తప్ప, ఉపేక్షించే పరిస్థితి లేదు.

## పాఠశాల తనీఖీ చేసిన ఎంఇఒ

**సీతారామపురం, జనవరి 2 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంఇఒ షేక్ మస్తాన్ వలి తనీఖీ చేశారు.పాఠశాలలోని ప్రాథమిక తరగతుల విద్యార్థుల యొక్క గణిత చతుర్విద ప్రక్రియలను ఆంగ్ల పదాలను పరిశీలించారు.అనంతరం పదోతరగతి విద్యార్థులతో ఎస్ఎస్సి మందరోజుల యాక్షన్ ప్లాను అమలును పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్సి వందరోజుల ప్రణాళిక గురించి చర్చించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్పెషల్ ఎంఎస్ మీటింగ్ ఏర్పాటు

**దగదర్తి, జనవరి 2, ప్రభాతవార్త :** దగదర్తి మోడల్ మండలంలో యాడ్ డీపీఎం రవిచంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి స్పెషల్ ఎంఎస్ మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఏవో శ్రీధర్ రెడ్డి, ఏపీఎం లలితమ్మ, ఎంఎల్‌టీ హరిచందన సమక్షంలో సమవేశంను ఎన్ఎఫ్ ప్రార్థన, ప్రతిజ్ఞతో ప్రారంభించారు. తర్వాత టీఐసీఆర్‌పీఎస్‌లను వీఓఏలకు, వీఏఏలకు పరిచయం చేయడం జరిగింది. తర్వాత ఏడీడీఎల్ డీపీఎం మాట్లాడుతూ మనం తినే ఆహారం గురించి, ఆరోగ్యాలు గురించి మాట్లాడారు. ఏపీఎ మాట్లాడుతూ ఎన్ఎఫ్ చేయడానికి మీకు ఎంత మొత్తం అయిన సంఘాల నుండి మొత్తం ఇప్పిస్తాను అని చెప్పారు. అదే విధంగా ఎన్ఎఫ్‌లో పండించిన పంటలను ఒక్క షాపు లాగా ఏర్పాటు చేసి వాటిని విక్రయించాలని చెప్పారు. ప్రకతి వ్యవసాయంలో పండించిన పంటలకు పీజీఎస్ సర్టిఫికేషన్ ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు, వీఏఏలు, మండల ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్, మండల అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇలా ఉంటే యెలాగా?

**బిట్రగుంట, జనవరి 2, ప్రభాతవార్త :** మండల కేందమైన బోగోలు లో నిత్యం రైల్వే ఎల్సి గేట్ సమీపంలో ట్రాఫిక్ సమస్య తీవ్ర ఇబ్బందులుకు గురి చేస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య తీవ్రమావుతోంది. అత్యవసం పనులపైనా వెళ్లాలంటే వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. బోగోలు సెంటర్ లో పోలీస్ అవుట్ పోస్ట్ ఉన్న నామమాత్రం గా ఉండడంతో అడిగేవారు లేరని ధీమా గా ఉన్నారు. ఇకనైనా ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని కోరుతున్నారు.

## అనంతవరంలో పాస్ పుస్తకాలు పంపిణీ

**దగదర్తి, జనవరి 2, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన అనంతవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.కృష్ణ హాజరయ్యారు. రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. గతంలో జరిగిన పాస్ బుక్‌లోని తప్పులు సరి చేయాలని రైతులు తహసీల్దార్ కృష్ణని కోరారు. స్పందించిన తహసీల్దార్ త్వరగా పాస్ పుస్తకాలలో తప్పులు ఏమైనా ఉంటే సవరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, వీఆర్వో వేణు, రైతులు పాల్గొన్నారు.

## పేదరాలి ఇంటి నిర్మాణానికి ఉపసర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి ఆసరా

**– రూ.60వేలు ఆర్థిక సాయం**

**ఇందుకూరుపేట జనవరి 2, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తాండ్ర మాధవి అనే మహిళ గత కొంత కాలంగా తన ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్లాబ్ దశలో ఉండగా ఆ నిర్మాణం నిలిచిపోయింది. తలదాచుకోవడానికి గూడు లేక ఆమె పడుతున్న ఇబ్బందులను గమనించిన గ్రామ ఉప సర్పంచ్ భీమవరపు వెంకటకృష్ణారెడ్డి వెంటనే స్పందించారు. మనుషుల మధ్య ఉండాల్సింది మానవతా దృక్పథమేనని నమ్మి, తన సొంత నిధుల నుంచి రూ.60వేలు స్లాబ్ నిర్మాణం కోసం మాధవికి అందజేశారు. నా బాధ్యతగా భావిస్తున్నాను ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం నా బాధ్యత. ఏ ఒక్కరూ గూడు లేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ చిన్న సహాయం చేశాను. భవిష్యత్తులో కూడా వీరికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. సకాలంలో స్పందించి ఆర్థిక సహాయం అందజేసినందుకు బాధితురాలు తాండ్ర మాధవి కన్నీటి పర్యంతమవుతూ ఉప సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేసిన ఈ సహాయం తమ కుటుంబానికి కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు.

## సంగం ప్రభుత్వం ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.విజయ

**సంగం జనవరి 2 ప్రభాతవార్త :** సంగం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిఫల్‌గా పి.విజయ బాధ్యతలు స్వీకరించారు. సంగం ఐటిఐలోపనిచేస్తున్న ప్రిన్సిపాల్ మురళీదర్ ఇన్స్ట్రక్టర్ ఆఫ్ ట్రైనింగ్‌గా పదోన్నతి పొంది తిరుపతి అర్డిడి ఆపీస్‌కిబదలీ అయ్యారు. చిట్టేడు ప్రభుత్వ ఐటిఐ గర్ల్స్ నుండి పదోన్నతిలో భాగంగా సంగం ఐటిఐకి విజయ బదలీ అయ్యారు.శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామ సమస్యలపై మాత్రమే ప్రశ్నిస్తాను నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి

**మనుబోలు జనవరి 2 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా మండలంలోని అక్కంపేట గ్రామంలో రైతులకు పంపిణీ చేయాల్సిన యూరియాలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. ఈనేపద్యంలో శుక్రవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటి అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.అక్కంపేట గ్రామం తన స్వగ్రామమని తెలిపారు. మాజీ సర్పంచ్‌గా గ్రామ మరియు రైతులు సమస్యల గురించిప్రశ్నిస్తానని అన్నారు. గత 21 సంవత్సరాలుగా నా కుటుంబాన్ని ఆదరిస్తున్న నా గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పార్టీలతో సంబందం లేకుండా అడిగే హక్కు నాకు ఉందని అన్నారు. వ్యక్తిగత దూషణలు సరికాదని అన్నారు. నెల్లూరు సిటికి సంబందించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ్ని, సర్వేపల్లి నియోజకవర్గానికి కాదని , ఇక్కడ రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు.అధికార పార్టీ నాయకులు చేసిన ఆరోపణలకు స్పందించి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసిన బిల్లుల కోసం ఏ నాయకులకు మోకరిల్లాల్సిన అవసరం తనకు లేదని అన్నారు.ప్రజలు వారికి అవకాశం ఇచ్చారని గ్రామాభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో అంబటి శ్రీనివాసులురెడ్డి, పల్లారెడ్డి దండు అమర్‌నాద్‌రెడ్డి, అంబటి శేషారెడ్డి, నిండలి వీరేంద్ర, పుండ్ల శ్రీహరిరెడ్డి, మందరామయ్య తదిరులున్నారు.

## మినగల్లులో పాసుపుస్తకాలు పంపీణి చేసిన తహసిల్దారు

**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు గ్రామంలో కొతగా వచ్చిన పాసు పుస్తకాలను తహసిల్దారు రైతులకు అందజేశారు.ఈ పాసు పుస్తకాల మీద రాజముద్ర ముద్రించి వున్నారు. రీసర్వే జరిగిన రైతులకు సంబం దించిన వారికి పాసుపుస్తకాలు అందించారు.మండల రైతు విభాగం అధ్యక్షులు పెనాక అమర్‌నాద్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత, నాయకులు బొర్రు రాము,శశిదర్‌రెడ్డి విఆర్ఒ, రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలసిన మున్సిపల్ కమిషనర్

**కావలి, జనవరి 2 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంటకక్రిష్ణారెడ్డిని స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పూలబొకేను అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ డిఈ సాయిరంలు కలరు.

## రాష్ట్ర స్థాయి పారా ఒలంపిక్స్ క్రీడలకు ఎంపికైన జడ్పి బాయ్స్, గర్ల్స్ హై సూల్స్ విద్యార్థులు

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష పారా ఒలంపిక్స్ జిల్లా స్థాయి క్రీడలు శ్రీకాళహస్తిలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు 28 నవంబర్ 2025వ తేదీన నిర్వహించారు. దీనికిగాను గూడూరు మండలం నుంచి తొమ్మిది మంది విభిన్న ప్రతిభావంతులు ఈ క్రీడలలో పాల్గొన్నారు. శుక్రవారం జడ్పీ బాయ్స్ హై స్కూల్‌లో ప్రార్థనా సమయంలో జిల్లా స్థాయి పారా ఒలంపిక్స్‌లో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసారు. జడ్పీ బాయ్స్ విద్యార్థి సుర్తాని విగ్నేష్ లాంగ్ జంప్ నందు గోల్డ్ మెడల్, రన్నింగ్ రేస్ 100 మీటర్స్ నందు గోల్డ్ మెడల్ మొత్తం రెండు గోల్డ్ మెడల్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ కనగలూరు అను జావలిన్ త్రో నందు గోల్డ్ మెడల్, సండి దీపిక లాంగ్ జంప్ నందు గోల్డ్ మెడల్, యాతపల్లి విష్ణువర్ధన్ డిస్క్ త్రో నందు బ్రాంజ్ మెడల్ ,అల్లం బాను తేజ రన్నింగ్ 100 మీటర్స్ నందు బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిలో రాష్ట్రస్థాయి పేరా ఒలంపిక్స్ క్రీడలకు యాతపల్లి విష్ణువర్ధన్, సుర్తాని విగ్నేష్, అల్లం భాను తేజ ఎన్నికైయ్యారు. జనవరి నెలలో జరుగు రాష్ట్రస్థాయి పేరా ఒలంపిక్స్ క్రీడలలో వీరు విజయవాడ నందు పాల్గొంటారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

## తోట వెంకటేశ్వర్లును సత్కరించిన పాఠశాల సిబ్బంది

**కావలి, జనవరి 2 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని కావలి రూరల్ మండలం, సర్యాయిపాలెం ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లును శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది దుశ్శాలవాలతో, పూలమాలలత ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలదేవాలయం లాంటిదని ఇక్కడ పనిచేసే సిబ్బంది ఇప్పటి వరకు పరిపాలన విషయంలో తనకు ఎంతో సహాయసహకారాలు అందించారని మున్ముందు వారు సహాయసహకారాలు అదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు.గతంలో పదవ తరగతి ఫలితాల్లో 600లకు 592 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా ఉపాధ్యాయుల సహాయసహకారాలతో మెరుగైన ఫలితాలను సాదించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల బోధన మరియు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూరురోడ్డు విస్తరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తు ఎమ్మేల్యే ప్రశాంతిరెడ్డిని కలిసిన వ్యాపారస్తులు

**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త:** మాస్టర్ ప్లాన్‌లో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డుని 80 అడుగులు చేస్తామని గత రెండు రోజుల క్రితం మాస్టర్ ప్లాన్‌పై జరిగిన సమావేశంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ విషయమై అభ్యంతరాలు వ్యక్తం చేస్తు కౌన్సిలర్ రాచూరు సత్య నారాయణ వ్యాపారస్తులు దర్శిబాలు, అచ్యుత్ బాలయ్య ,ఇనుగూరు సుబ్బారావు,కృష్ణసురేష్,గుబ్బా సూరినా రాయణ,దర్సి మనోజ్. తెల్లనాకులఆదినారాయణబాస్కర్,తదితరులు ఎమ్మేల్యేని కలిశారు.గతరెండు సంవత్సరాల క్రితం చెన్నూరురోడ్డులో సెంట్రల్ లైటింగ్ వేయాలని,రోడ్డు వెడల్పు చేయాలని చెప్పగా వ్యాపారస్తులు అందరు అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. చెన్నూరురోడ్డు కొన్ని చోట్ల 40 అడుగుల కన్నా ఎక్కువ లేదని వారు ఎమ్మేల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. 80 అడుగులు రోడ్డు వేయాలంటే చాలామందికి ఉన్న కొద్దిపాటి చిన్నచిన్న షాపులన్ని పూర్తి స్థాయిలో లేకుండా పోతాయని, వారు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని అన్నారు.ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చిన వ్యాపార సముదాయంలో షాపు కొనుకోవాలంటే ప్రస్తుత పరిస్థితులలో బుచ్చిలో అది వీలు పడదని వారు పేర్కొన్నారు.చెన్నూరురోడ్డులో ఒక్కషాపు కొనాలంటేకోట్ల రూపాయాలు అవుతుందని వారు స్పష్టం చేశారు. చెన్నూరు రోడ్డుని 80అడుగులు చేయాలనుకుంటే చాలా మంది రోడ్డు న పడతాంని వారు ఎమ్మేల్యేకి వివరించారు. సానుకూలంగా స్పం దించిన ఎమ్మేల్యే ఎవ్వరికి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR
MEDCHAL-MALKAJGIRI DIST
AT: MEDCHAL.
ABR.CF NO: 136 OF 2025
Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KKPS58F-16, KPHB CAO BRANCH.
...DISPUTANT
AND
**Mr. G. MANOHAR & Others**
....OPPONENTS
To,
**1. Mr.Manohar Gangapatla,** S/O. Malyadri, Aged About : 30 Years, Occ: Jr. Officer Field Officer Departmentemp Id No. 23816 Five Star Business Finance Limited Atmakur. R/O: 2-1,Zammavaram, Anuma Samudrampeta, Nellore, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India - 524304
**2. Mr. Venkateswarlu Malika,** S/O. Subbaiah, Aged About: 48 Years, Occ: School Assistant (Telugu) Cfms Id No. 14202860 Z P P High School Atmakur S P S R Nellore Government Of A P. R/O: 15-62/1. St Colony, Atmakur, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India - 524322
**3. Mr. Erragudla Allwyn,** S/O. Jayapal, Aged About :39 Years,Occ: Veterinary/ Fisheries Assistantc F M S Id 15013024 Panchayat Secretary Zammavaram Government Of AP. R/O: H.N.3-237, Kristian Peta, Atmakur, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh, India - 524001
Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs.71,462/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **03-02-2026 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY,**
Advocate,
Hyderabad.

## మగ్బుల్ మృతికి సంతాపం తెలియజేసిన డాక్టర్ నాయుడు

**కావలి జనవరి 2 ప్రభాతవార్త :**మాజీ మున్సిపల్ కౌన్సిలర్ టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ సతీమణి మగ్బుల్ జాన్ శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మెన్, ప్రజావైద్యులు ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆమె మృతికి సంతపం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు మిత్రుడు శ్రేయోభిలాషి మస్తాన్ సతీమణి మస్తాన్ సతీమణి గత పది సంవత్సరాల క్రితం గుండెలో కవాటం పూర్తిగా చెడిపోయి రక్తప్రసరణ జరగకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్నందున నెల్లూరు అపోలో వైద్యులు భక్తవత్సల రెడ్డి ఆధ్వర్యంలో అరుదైన చికిత్స ద్వారా గుండెకు కవాటం అమర్చి పదిఏళ్ళు ఆమె జీవితాన్ని పొడగించడం జరిగిందన్నారు. ఈవైద్యం ఖర్చుతో కూడుకొన్న ఉచితంగా చేశారన్నారు. ఆమె పదిరోజుల క్రితం కిందపడి బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై మృతి చెందడం బాధాకరమన్నారు.

## ఘనంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

**కావలి, జనవరి 2, ప్రభాతవార్త:**మానవ తప్పిదాల వలనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందువలన వాహనం నడిపే సమయంలో దృడమైన, ప్రశాంతమైన మానసిక స్థితి కలిగి ఉండాలని, తద్వారా రహదారి ప్రమాదాలు కలుగకుండా జాగ్రత్త వహించాలని కావలి డిఎస్‌పి పి. శ్రీధర్ పేర్కొన్నారు. ఎపియస్ ఆర్టీసీ కావ

## ప్రజా సమస్యలపై అలసత్వం వహించొద్దు : ఎమ్మెల్యే
### - రైతులకు రాజముద్ర పాస్‌బుక్కులు పంపిణీ

**సైదాపురం, జనవరి 2, ప్రభాతవార్త** వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాల యాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారి సమస్యలు తక్షణమే పరిష్కారం చూపేలా చర్యలు తీసు కోవాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని ఎంపీ డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్ర వారం నిర్వహిం చారు .వివిధ సమస్యలపై ఆయన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. అధికారులు ప్రజలతో నేరుగా మమే కమై వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలా కాకుండా చెప్పులు అరిగేలా వారిని తిప్పుకోవద్దని ఆయన అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం పని చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ముద్రించిన రాజ ముద్ర పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని అన్నారు. వాళ్ళ తాత రాజారెడ్డి ఆస్తులు రైతులకు ఇస్తు న్నట్లు, గతంలో పాస్ పుస్తకాలపై ఆయన బొమ్మలను వేసు కున్నారని, అదే విధంగా సర్వే రాళ్లను కూడా వదలకుండా బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. మనకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాలు అందించడం జరిగిందనిఅన్నారు. సైదాపురం మండలంలోని జోగిపల్లి, సముద్రా లవారికండ్రిక గ్రామాలకు సంబంధించి 270 రాజ ముద్ర పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం జరి గిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ ఎం.సుభద్ర, ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన చాగణం నాయకులు

**సైదాపురం, జనవరి 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విచ్చే సిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను చాగణం గ్రామ టీడీపీ నాయకులు శుక్రవారం కలిశారు. ఈసందర్భం గా ఆయనను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర సం వత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు కందాటి జయరాఘవరెడ్డి, కందాటి దయా కర్‌రెడ్డి, బద్వేలు జనార్ధన్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి,సుబ్బరామయ్య, మల్లిసిద్దయ్య పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి మేయర్‌ను కలిసిన టీడీపీ నేతలు

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌చార్జి మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌ను నూతన సం వత్సర సందర్భాన్ని పురస్కరించుకుని మండల పార్టీ అధ్య క్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి పుష్పగుచ్ఛం శాలువాతో సత్క రించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొం దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్‌కే సుభాన్, బూత్ ఇన్‌చార్జిలు సీనయ్య, అనిల్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## గూడూరును జిల్లా కేంద్రం చేయాలి

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త** గూడూరు జిల్లా కేంద్రం చేయాలని భారత్ వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల నాయుడు డిమాండ్ చేసారు. శుక్రవారంగాంధీ బొమ్మ సెంటర్‌లో శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 27 రోజులుగా గూడూరు ప్రజలు తండోపతండాలుగా వచ్చి సంఘీభావం తెలుపుతున్నారన్నారు. 1890లో బ్రిటీష్ పాలనలో గూడూ రు సబ్ డివిజన్ చేసారు. దీని హెడ్ క్వార్టర్ చిత్తూరు జిల్లా గూడూరు సబ్ కలెక్టర్లు, అడిషనల్ ఎస్‌పిల ట్రైనింగ్ ఏరియా ఇక్కడ నుంచి చీఫ్ సెక్రెటరీలు, సెక్రెటరీలు,అడిషనల్ డిజిపిలు గొప్ప హోదాలో ఉన్నారని గూడూరుకు అన్యాయం జరిగిందన్నారు. మద్రాసు, కాంచీపురం, తిరువళ్లూరు వరకు గూడూరు సబ్ డివి జన్ ఇంత చరిత్ర కలిగి ఉన్న గూడూరును ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ 5 మండలాలు కలిగిన గూడూరును 3 మండలాలకు కుదించి గ్రామ స్థాయికి తీసుకువచ్చారు. వెంటనే గూడూరును జిల్లా చేయాలని గూడూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు రాము, కన్నా రాజేష్, పంటా శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరావు, అళగర్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కు తహశీల్దార్ సన్మానం

**కొడవలూరు,జనవరి 2 ప్రభాతవార్త :** జిల్లా జాయింట్ కలె క్టర్ మొగలి వెంకటేశ్వర్లు కొడవలూరు మండలం నార్త్ రాజు పాలెం గ్రామ సచివాలయంలో రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గ్రామసభ కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థా నిక తహశీల్దార్ కె. స్ఫూర్తిరెడ్డి నూతనసంవత్సరం వేడుకల్లో భాగంగా మర్యాద పూర్వ కంగా కలసి పూలమొక్కను అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమం లో వీఆర్వోలు ప్రియదర్శిని, మల్లికార్జున్, వీఆర్ఏలు, సచి వాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యం
## ముంగలదొరువులో వీపీఆర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**తోటపల్లి గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త** మండలంలోని ముం గలదొరువు గ్రామంలో శుక్రవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాం ట్‌ను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డిప్రారంభించారు.ఈ సందర్భం గా రైతులకు రాజముద్రతో కూడిన ప ట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం సులభమే కానీ నిర్వహణే కష్టమని, అందుకే మెయింటినెన్స్ బాధ్యతను వీపీఆర్ ఫౌండేషన్ తీసుకుందని తెలిపారు. ఉదయగిరిలో 40కి పైగా ప్లాంట్లు విజయవంతంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. అల్లీపురం క్రాస్ రోడ్డులో అండర్‌పాస్, మెడికవర్ హాస్పిటల్ వద్ద రూ.118 కోట్లతో ఆర్వోబీ నిర్మాణ ప్రతిపాదనలు ఉ న్నాయని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 170కి పైగా వాటర్ ప్లాంట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వ హిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డిసురేష్‌రెడ్డి, ఏపీఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ డా.జెడ్. శివప్ర సాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, స్థానిక సర్పంచ్ చిట్టేటి కవిత, మొగలిగుంట పోతన, సాగునీటిసంఘ అధ్యక్షులు గుడ్లూరు గోపాల్ నాయు డు,చింతా సీతారామయ్య, మండల అధ్యక్షులు రఘుబాబు,మన్యంజితేంద్రగౌడ్, తోటపల్లిరామ్మోహన్, చుక్క పల్లి మల్లికార్జునతో పాటుగా టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

**కోట, జనవరి 2 ప్రభాతవార్త** కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ కె.జయజ యరావు ఆధ్వర్యంలో రైతు లకు పట్టాదారు పాస్ పు స్తకాలు పంపిణీ చేశారు. శనివారం కూడా రైతులకు ప ట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగు తుందని తహశీల్దార్ తెలిపారు. పాత భూ హక్కు పత్రాల స్థానంలో ఎలాంటి తప్పులు లేని కొత్తపాస్ పుస్తకాలను రాజముద్రతో ఇస్తున్నామన్నారు. 173 మంది రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలసంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావు, రైతులు పాల్గొన్నారు.

## సోమేశ్వర పురం గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**బిట్రగుంట, జనవరి 2, ప్రభాతవార్త :** జక్కేపల్లి గూడూరు రెవిన్యూ పరిధిలోని సోమేశ్వర పురం గ్రామంలో శుక్రవారం రీ సర్వే అనంతరం ప్రభుత్వ రాజముద్ర తో కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు మండల డిప్యూటీ తాసిల్దార్ భరత్ కుమార్ మండల టిడిపి అ ధ్యక్షుడు మాలపాటి నాగేశ్వరరావు నాగులవరం సొసైటీ మాజీ అధ్యక్షు లు ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి టిడిపి నేత కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనక్షన్లు పంపిణీ

**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల పథకం ద్వారా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రె డ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరె డ్డి ఆశీస్సులతో నూతన సంవత్సరం సం క్రాంతిని పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని ఐదు,ఆరు,ఏడు వార్డులలో 50 ఉచిత గ్యాస్ కనెక్షన్లను స్టౌవులను లక్ష్మీ హెడ్‌పి గ్యాస్ వారి సౌజన్యంలో పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో టిడిపి మహిళా అధ్యక్షురాలు షేక్ ఫర్వీన్, ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం టౌన్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా టిడిపి ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, మున్సిపాల్టీ వైస్ చైరఫర్సన్ పఠాన్ నస్రీన్, క్లస్టర్ ఇన్‌చార్జి వింజం రామానాయుడు, షేక్ షబ్బీర్, 6 వవార్డు కౌన్సిలర్ రహమత్, ఖాజనగర్ మైనార్టీనాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొని లబ్దిదారులకు సిలిండర్లు గ్యాస్ స్టౌవు లు అందజేశారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి ఆనం ని కలిసిన జెండాదిబ్బ నాయకులు

**సంగం జనవరి 2 ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్క రించుకొని సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన టి డిపి నాయకులు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయ ణరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్ర మంలో జెండాదిబ్బ,అరవపాలెం టిడిపినాయకులు మాజీ సర్పం చ్ పర్వతాల వెంకటరత్నం, సంగం మండలం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, సంగం మండలం బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వర య్య, సంగం మండలం ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్,సీనియర్ నాయకుడు అత్తిపాటి కిష్ట య్య, సంగం మండలం మైనార్టీ కార్యనిర్వహణాధికారి సయ్యద్ సన్నావుల్లా,సంగం మండలం మార్కెటింగ్ సెల్ కార్యనిర్వహణాధికారి నెల్లూరు చిన్నా, పలువురు నాయకులు మంత్రిని కలిసినవారిలో వున్నారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తికి గాయాలు
## మానవత్వం చాటుకున్న టిడిపి నాయకుడు

**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం టోల్ గేట్ వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి వున్న లారీని వెనుకవైపునుండి సంగం వైపు మోటార్‌బైకుపై వెళుతున వ్యక్తి వేగంగావచ్చి డీకోట్టడంతో అతినికి తలకు గా యాలు అయ్యాయి. వెంటనే టోల్‌గేట్ అంబులెన్స్ 1033 అతనిని వైద్యశాలకు తరలించారు. జెండాదిబ్బ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నెల్లూరు పెంచలయ్య క్షతగాత్రుడ్ని అంబులెన్స్‌లో తరలించేందుకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలుఅందించారు. క్షతగాత్రుడికి పెంచలయ్య ఉపచర్యలుచేశారు. రోడ్డుపైన అడ ద్దిడ్డంగా లారీలో ఆపి వున్నందువల్ల టోల్ గేట్ వద్ద తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డిని సన్మానించిన కమిషనర్ ,సిబ్బంది

**బుచ్చి జనవరి 2 ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ కా ర్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాను,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డిని కమిషనర్ బాల కృష్ణా,సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే మెప్మా సిఇవో నర్మద, మెప్మా ఐబి అంకయ్య, మహేంద్ర, ఆర్పీలు, ఏఈలు వెంకటేష్, పూజిత, శానిటేషన్ మేస్త్రీలు, వాటర్ డిపార్ట్మెంట్ మేస్త్రీలు, కరెంట్ డిపార్ట్మెంట్ మేస్త్రీలు, మున్సిపల్ ఆఫీస్‌సిబ్బంది కూడా వారిని సన్మానించారు.

## పాటూరులో పశు వైద్య శిబిరం : పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** పాటూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో , DD, EO, DLDA డాక్టర్ డి. శ్రీనివాసులు AD, avh , కోవూరు,డాక్టర్ కృష్ణ మోర్య అధ్యక్షతన పశువైద్య శిబి రం నిర్వ హించినారు. లింగ నిర్ధారణ వీర్యము గురించి రైతులకు అవగాహన కల్పించినారు.ఈ వైద్య శిబి రంలో లే గుంటపాడు పశు వైద్యులు షబా నా, వేగురు పశువైద్యులుసుష్మ, దండిగుంట పస విధులు గౌతం, ,ప్రీతిసాల్మన్ 135 గేదెలకు పరీక్షలు నిర్వహించారు దీనిలో 10 గేదెలకు ఎదవ ఇంజక్షన్లు, 20 గేదెలకు చూడు పరీక్షలు, 20 గేదెలకు గర్భకోసమే వ్యాధులు పరీక్షలు నిర్వహించినారు. కోవూరు మండలం పశు వైద్య సిబ్బంది హాజరైనారు

## సీఎండీ, డైరక్టర్స్, చీఫ్ జనరల్ మేనేజర్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త -వైద్యం** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ, డైరక్టర్స్, చీఫ్ జనరల్ మేనేజర్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు జిల్లా ఎస్ఈ , ఈ ఈలు. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలోని అన్ని డివిజన్‌ల ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు నూతన సంవత్సర సందర్భంగా తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యా లయానికి వెళ్లి ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వా రు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్, డైరక్టర్(టెక్నికల్) కే.గురవయ్య, డైరక్టర్(ప్రాజెక్ట్స్) పి.అయూబ్ ఖాన్, డైరక్టర్(ఫైనాన్స్) కే.రామ్మోహన్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్ జే.రమణా దేవిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. నూతన సంవత్సరంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ అధికారులు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ శాఖా ఆధ్వర్యంలో కరెంటోళ్ళ జనబాట

**నెల్లూరు, జనవరి 2, ప్రభాతవార్త -వైద్యం** జిల్లా అంతటా విద్యుత్ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన కరెం టోళ్ళ జనబాట కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండెంట్ గింజల కే.రాఘవేంద్రం, నెలూ రు టౌన్ డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్ సెక్షన్‌లోని అ రుంధతి వాడలో పర్యటించిన అక్కడి వినియోగదారులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నా రు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కూడా సందర్శించి సంబంధిత సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో మా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోథేటి శివశంకర్ కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించబడుతుందని వివరించారు. జిల్లా అంతటా అధికారులు, సిబ్బంది ఉదయం 7.30గంటలకే ఫీల్డ్‌కు చేరుకుని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఫీల్డ్‌లో గుర్తించిన లూజ్ లైన్లు, డామేజ్ అయిన పోల్స్, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లను తాకడం, కండక్టర్ డామేజ్ వంటి అన్ని సమస్యలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి తక్షణ పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫీల్డ్ పర్యటనలో వినియోగదారుల నుంచి వచ్చిన స్పందనపై వివరాలు సేకరిస్తున్నామని, అలాగే ఈ యాప్ మరింత సమర్థవంతంగా పని చేయడానికి క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది గమనించిన లోపాలు ఏమైనా ఉంటే వాటిని కార్పొరేట్ ఆఫీస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని జిల్లా సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బాలచంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## నక్ష సర్వే కార్యక్రమానికి సహకరించండి : కమీషనర్

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం గ్రామీ ణాభివృద్ధి మంత్రిత్వశాఖలోని భూముల వనరుల విభాగం ద్వారా సర్వేను అదునీకంగా సాంకేతికంగా డిజిటల్ విధానంలో నిర్వహించడానికి నక్ష పేరుతో ఓ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజలు స్థిరాస్తులకు ఎంతో ప్ర యోజనం చేకూర్చే నక్ష సర్వే నిర్వహణకు ప్రజలు సహకరించాలని కమీషనర్ నందన్ కోరారు. కార్యాలయంలోని శుక్రవారం ఈ మేరకు ఒక వీడియో ప్రకట న ద్వారా మాట్లాడారు. నక్షసర్వే నిర్వహణ పట్టణ ప్రణాళిక, అభివృద్ధి మౌలిక సదుపాయాల నిర్ణయాలకు తోడ్పాటును అందించి పౌరుల ఆస్తిరికార్డులు, పన్నులలో పారదర్శకత సమర్థలను కలిగి ఉంటుందన్నారు. ఇప్పటికే కుప్పం, ఒంగోలు, అనంతపురం మున్సిపాలిటిల్లో ఈ ప్రాజెకుట చివరి దశకు చేరుకుందని తెలిపారు. ఈ సర్వే నిర్వ హణ ద్వారా నగర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ భూములు, ప్రభుత్వ భవనాలు, దేవస్థానాలు,మేజర్ కాలువులు నక్ష ప్రాజెక్టుచే మ్యాపింగ్ చేయనున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను తెలిపి వాటి హద్దులు, ఇతర వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని సూచించారు. సర్వే పూర్తియిన తరువాత నక్ష ప్రాజెక్టు ద్వారా యజమానులకు హక్కుపత్రాలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

## పోగతోట ప్రాంతంలో అధికారులతో కమిషనర్ పర్యటన

**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ పారిశుద్ధ్య నిర్వహన పరుల పర్యవేక్షణలో భాగంగా స్తానిక పొగతోట ఎస్‌స్ 2 సినిమా హాల్ ప్రాంతంలో అధికారులతో కలసి శుక్రవారం పర్యటించారు. సమీపంలోని ప్రతి భవనాన్ని కమిషనర్ సందర్శించి వాటికి సంబందించిన ప్లాన్ అప్రూవల్ కాపి ప్రాపర్టిట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్‌లు వంటి వాటిని తనిఖీ చేశారు. అనుమతులు అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలకు బిపిఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని భవనాలనుతనిఖీలు చేసి అనమతులకు విరు ద్ధంగా నిర్మించిన వాటిని బిపిఎస్ పరిధిలోకి తీసుకురావాలని అదేశించారు. వార్డు సచివాలయ కార్యదర్శులు అందరూ విదిగా పనిచేయాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, రెవెన్యూవిభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుంది

**కోవూరు, జనవరి2 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని చిన్నారులకు ఉపయోగపడే సేవా కార్యక్రమం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పార్ల మెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని పీఆ ర్ఎన్ బాలికోన్నత పాఠశాల ప్రాం గణంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం వీపీఆర్ అమృతధార ప్లాంట్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరాన్ని ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రారంభించడం తమకెంతో ఉత్సహం ఇస్తుందన్నారు. ఈ వారంలో మొత్తం 19 వాటర్ ప్లాంట్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు , చిన్నారులకు ఇటువంటి సేవ చేసే అదృష్టం ఇచ్చిన ఆ భగవంతునికి ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. తాను గతంలో వైసీపీలో ఉండి తప్పు చేశానని, ఆ దేవుడి దయవల్ల టీడీపీలో చేరానని, ఇది తనకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృతధార వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాకుండా దాని నిర్వహణ బాధ్యత కూడా చేపట్టడం వీపీఆర్ ఫౌండేషన్ అధినేత ప్రభాకర్‌రెడ్డికి నిదర్శనమన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం తమఅదృష్టమన్నారు. శాసన మండలి సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలకు నిదర్శనం వేమిరెడ్డి దంపతులే అన్నారు. ఇటువంటి వ్యక్తులను ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. ప్రస్తుతం ఉదయగిరిలో నిర్వహిస్తున్న వీపీఆర్ నేత సేవలను జిల్లా వ్